# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 88 | వరంగల్ | ఆదివారం, 14 డిసెంబర్ 2025 | పేజీలు : 03



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745


















## అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి

- మార్పు కోసం కాంగ్రెస్ సునామీ ప్రచారం
- గ్రామ భవిష్యత్తుకు కాంగ్రెస్ భరోసా

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** సంక్షేమ అభివృద్ధి పథకాలే స్థానిక సమరంలో గెలుపుకు నాంది అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాలలో సర్పంచ్ ఎన్నికల్లో వారు ప్రచారం నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ భరోసా అని, గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఝాన్సీ రెడ్డి ప్రచారంలో కళాకారుల ప్రదర్శనలు సుదీర్ఘ ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.

## పాలకుర్తి సర్పంచ్ బరిలో మానస రెడ్డి

- నిరంజన్ రెడ్డి సేవలకు ప్రత్యేక గుర్తింపు
- ప్రత్యర్థులకు వాలీబాల్ తో ఢీ అంటే ఢీ

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** కడుదుల నిరంజన్ రెడ్డి.. జనగామ జిల్లాతో పాటు పాలకుర్తి వాసులకు పరిచయం అక్కర్లేని పేరు. రెండు పదుల వయసు నుంచి రాజకీయాల్లో తిరుగుతూ తనవైన ముద్ర వేసుకున్నారు. బీటెక్ పూర్తి చేసి విద్యార్థి దశలో ఏబీవీపీ లో పని చేశారు. ఆర్ఎస్ఎస్ లోనూ చురుకైన పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన భార్య మానసతో కలిసి ఇంటింటా ప్రచారంలోనూ ముందుకు సాగుతున్నారు.

**ఓట్లేస్తే అభివృద్ధికి మారుపేరుగా మారుతా**

ఇప్పుడు పాలకుర్తి సర్పంచి పోటీ లో పార్టీని కాపాడాలనే ధైర్యంతో కచ్చితంగా మోడీని చూసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి నేను చేసిన సేవలను గుర్తించి ఓట్లు తయని



ధీమాతో ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి కడుదుల మానస బిఎస్సి కంప్యూటర్స్ పూర్తి చేసి.. గత పది సంవత్సరాలుగా వ్యాపారం చేస్తూ ఉంది... అందర్నీ ఆప్యాయంగా పలకరించే ఆమె నైజం తో భర్త పార్టీ కామా స్థానికులకు చేస్తున్న సహాయ సహకారాలు సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వచ్చే అవకాశాలు మెండుగానే ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.






# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం
- మాయమాటలకు మోసపోవద్దు
- కత్తెర గుర్తుకే ఓటేయండి
- సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్
- పాలకుర్తిలో కాంగ్రెస్ ప్రచారం జోరు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి ప్రత్యేక ప్రతినిధి:** ఆదరించండి... అభివృద్ధి చేస్తాను.. మాయ మాటలు చెప్పే వ్యక్తిని కాను, ప్రజల ఆదరణ, దీవెనలు, ఆశీర్వాదాలు అందించి పాలకుర్తి సర్పంచిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ కోరారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఆయా వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులతో ప్రజలు మహిళలు కలిసి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల నాగయ్య గౌడ్ వాడ వాడ వీధుల వెంట ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరించి తనను గెలిపించాలని కోరారు. ప్రజల మద్దతు తనకే ఉందని ప్రజల ఆశీస్సులతో గెలుపొందటం జరుగుతుందని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో పాలకుర్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.












## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు

# అండగా అమ్మ ట్రస్ట్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మామిండ్ల కాశినాథ్ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ మాట్లాడుతూ చిన్నవయసులో తండ్రిని కోల్పోయిన పిల్లలకు ట్రస్ట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని, కాశినాథ్ మరణం అత్యంత బాధకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, సభ్యులు మూర్తి, మామిండ్ల లక్ష్మణ్ మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండవ విడత ఎన్నికల ప్రచారం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగాం జిల్లాలో రెండో విడత పోలింగ్ ప్రచారం ముగిసింది. జనగామ నియోజక వర్గంలో 4 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు అధికార యంత్రంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జనగామ, బచ్చన్నపేట, నర్మేట్ట, తరిగొప్పుల. మండలాలలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. 79 గ్రామ పంచాయతీలకు గాను 73 జీపి సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు 06 స్థానాలు ఏకగ్రీవం జరిగాయి. 73 గ్రామ పంచాయతీలకు గాను 251సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉన్నారు.555 వార్డు లకు 1465 వార్డు సభ్యులు బరిలో ఉన్నారు.710 వార్డు మెంబర్లకు కు గాను 555 వార్డు మెంబర్లు కు ఎన్నికలు 155 వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యాయి. నాలుగు మండలాలలో పురుషుల 54344 ఓటర్లు , మహిళలు 55775 ఓటర్లు ఉన్నారు.




## భారీ బందోబస్తు నడుమ రెండో విడత

# పంచాయతీ ఎన్నికలు

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హన్మకొండ క్రైం :** పంచాయతీ రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు ఆదివారం నాడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1894 మంది పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, ఏసిపిలు, 18మంది ఇన్స్పెక్టర్లు, 32మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, 333, కానిస్టేబుళ్ళు 1133, హోంగార్డ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ /ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని ,ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# ప్రజా పాలనలో మహిళల పాత్ర కీలకం

- **ఓటేసి గెలిపిస్తే చారిత్రక పల్లెకు మహర్దశ**
- **వలిమిడిలో విద్యావంతురాలు విరివిగా ప్రచారం**



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** ప్రజా పాలనలో మహిళల పాత్ర కీలకమని, ఇంటిని చక్కదిద్దే మహిళలు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలోనూ కీలకపాత్ర పోషిస్తారని బిఆర్ఎస్ వలిమిడి సర్పంచ్ అభ్యర్థిని తాళ్ల సంధ్య తెలిపారు. శనివారం ఆమె గ్రామంలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలిసి ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఓటేసి గెలిపిస్తే ప్రతిక్షణం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. తమది రాజకీయ కుటుంబమని, ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని తెలిపారు.











## ఓటెయ్యడం మీ బాధ్యత..
# అభివృద్ధి చేయడం నా పని

- **ఎర్రబెల్లి ప్రచారంతో నూతన ఉత్సాహం**
- **బ్యాట్ గుర్తుకే ఓటేయాలని టిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం**
- **సీనియర్ నాయకుల ప్రచారంతో పాలకుర్తి గులాబీమయం**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ఓటు వేయడం మీ బాధ్యత.. అభివృద్ధి చేయడం నా పని అని కొత్త నినాదంతో బిఆర్ఎస్ అభ్యర్థి కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ప్రచారంలో కొత్త స్టైల్ తో దూసుకుపోతున్నారు. పాలకుర్తిలో ప్రతి ఇంటికి వెళుతూ ఓటేయాలని బి ఆర్ఎస్ పార్టీ తరపున తాను బరిలో ఉన్నానని చెబుతున్నారు. మహిళలు పెద్దసంఖ్యలో ప్రచారంలో పాల్గొనడంతో గులాబీ జెండాలతో పాలకుర్తికి కొత్తదనం వచ్చింది. గతంలో ఎంపిటిసిగా పనిచేసిన అనుభవం ఉందని, ఆ అనుభవంతో పాలకుర్తి పట్టణం రూపురేఖలు మారుస్తానని విజయ చెబుతున్నారు. కుటుంబ సభ్యులు సైతం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తారని, ఒక్కసారి నిండు మనసుతో ఓటేసి గెలిపించాలని గడపగడపకు వెళ్లి అభ్యర్థిస్తున్నారు. మాజీ



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచారంతో పల్లెలో నూతన ఉత్సాహం ఉట్టిపడుతుంది. విద్యావంతులైన సందెను గెలిపిస్తే పల్లె బాగుపడుతుందని ఆయన తెలిపారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341